**తెలంగాణ ప్రభుత్వం**

**తూనికల కొలతల శాఖ కార్యాలయం**

**గాంధీనగర్, హైదరాబాద్ - 500080**

**పత్రిక ప్రకటన :** **తేదీ : 12-10-2018**

# వస్త్ర దుకాణాలపై 200 కేసులు నమోదు

- నిబంధనలను పాటించడం లేదంటూ వస్త్ర దుకాణాలపై అనేక ఫిర్యాదులు రావడంతో తూనికలు కొలతలు శాఖ కొరడా ఝుళిపించింది.
- దసరా నేపథ్యంలో తూనికలు కొలతలు శాఖ శుక్రవారం నాడు వస్త్ర దుకాణాలపై దాడులు నిర్వహించి, 200 కేసులు నమోదు చేసింది.
- తూనికలు, కొలతల శాఖ ప్యాకేజ్డ్ కమోడిటీస్ చట్టం 2011లోని 6(1), 6(2), 6(1)ఎ, 6(1)ఇ, 6(1)డి ప్రకారం ప్రతి ప్యాకేజీపైన దుస్తుల సైజ్, ఉత్పత్తిదారుడి పూర్తి వివరాలు, ధర, ఎప్పుడు తయారు చేశారు, వినియోగదారుల సహాయ కేంద్రం నంబరు వంటి వివరాలు తప్పనిసరిగా ఉండాలి. వీటిలో ఏది ముద్రించకపోయినా నిబంధనలను ఉల్లంఘించినట్లే.
- దుస్తులను కచ్చితంగా ప్యాకింగ్ చేసే విక్రయించాలి. కనీస నిబంధనలు పాటించాలి.
- ముద్రిత ఎంఆర్‌పీ కనిపించకుండా వస్త్ర దుకాణదారులు తాము నిర్ణయించిన ధరల స్టిక్కర్లను అతికించకూడదు. నిర్ణీత ప్రమాణంలో ఉండాల్సిన వస్త్రాల కంటే తక్కువ ఉండకూడదు.
- కొన్ని దుకాణాల్లో లుంగీలు రెండు మీటర్లు అని ముద్రించి ఉండగా, కొలిచి చూసిన తరువాత అది 190 సెంటిమీటర్లు మాత్రమే ఉంది.
- దసరా పండుగ నేపథ్యంలో వినియోగదారులు మోసపోకుండా ఉండేందుకు తూనికల కొలతల శాఖ అన్ని చర్యలు తీసుకుంటోంది.

- అక్టోబర్ 6వ తేదీన గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని దాదాపు 35 వస్త్ర దుకాణాల్లో తూనికల కొలత శాఖ తనిఖీలు నిర్వహించి. తూనికల కొలతల శాఖ ప్యాకేజ్డ్ కమోడిటీస్ చట్టం 2011 నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై 272 కేసులు నమోదు చేసింది.

- అసిస్టెంట్ కంట్రోలర్‌లు భాస్కర్‌రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రాజేశ్వరరావు, కె. విజయసారథి, టి. శివానంద్, ఎస్. నిర్మల కుమార్ నేతృత్వంలో 15 బృందాలు శుక్రవారం నాడు తనిఖీలు నిర్వహించాయి.

- ఈ బృందాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 60 వస్త్ర దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వ్యాపార సంస్థలపై 200 కేసులను నమోదు చేశాయి.

- బ్లాక్‌బెర్రి బంజారా హిల్స్, చెన్నై సిల్క్స్ మెహదీపట్నం, రామ్‌రాజ్ కాటన్ అమీర్‌పేట, పాంటలూన్స్ ఎల్‌బినగర్, వెంకటేశ్వర ఖాదీ బండార్ ఎల్‌బినగర్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సికిందరాబాద్, కెఎల్‌ఎం ఫ్యాషన్ మాల్, జీడీమెట్ల, విఆర్‌కె సిల్క్స్ కూకట్‌పల్లి, భవాన్ బ్రదర్స్ లంగర్‌హౌజ్, అనుటెక్స్ క్లాత్ స్టోర్ అమీర్‌పెట్, గీతా కృష్ణా షాపింగ్ మాల్ వనస్థలీపురం, వందన టెక్స్‌టైల్స్ వనస్థలిపురం, శ్రీకృష్ణ సిల్క్స్ కూకట్‌పల్లి, నీరుస్ మాసబ్‌ట్యాంక్, అరవింద్ స్టోర్స్ వస్థలిపురం వంటి ప్రముఖ షాపులల్లో తనిఖీలు నిర్వంచారు.

- ఈ నెల 6వ తేదీ, ఈరోజు జరిపిన దాడులు కలిపి మొత్తం 472 కేసులు నమోదు చేయడం జరిగింది.

- నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి తనిఖీలు కొనసాగుతాయని తూనికల కొలతల శాఖ అధికారులు తెలిపారు.

- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యాపారులపై వినియోగదారులు తూనికల కొలతల శాఖ వాట్సప్ నంబర్ 7330774444, టోల్ ఫ్రీ నంబర్ 180042500333పై ఫిర్యాదు చేయవచ్చు.

**నోట్ :** వస్త్ర దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న తూనికల కొలతల శాఖ అధికారులు.